www.nagaranijam.com

PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com

అక్షరనిజం నగరనిజం

తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 241 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 20 గురువారం, నవంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3

Volume : 13 | Issue : 241 | Rangareddy | Editor : Yela.Purushotham | 20 Thursday ,November 2025 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## ఇందిరమ్మ చీరను కట్టుకోవడం

# గౌరవంగా భావిస్తా

### ఇందిరమ్మ చీరల పంపిణీపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు





● **ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు అందజేస్తున్నం**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 నగర నిజం :** తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలందరికీ అందిస్తున్న నాణ్యమైన ఇందిరమ్మ చీరను తాను కూడా కట్టుకుంటానని పేద మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న పథకంలో భాగంగా పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరను కట్టుకోవడం తాను గౌరవంగా భావిస్తానని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి మంత్రి సురేఖ హాజరయ్యారు. అనంతరం అక్కడే ఆమె మీడియాతో మాట్లాడుతూ... మహిళల గౌరవాన్ని పెంపొందించేందుకు నాణ్యమైన చీరలు అందించాలన్న సంకల్పంతోనే పంపిణీ కొంత ఆలస్యం జరిగిందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని చీరలు పంపిణీ చేసి... చీరల పంపిణీ ప్రక్రియను మొత్తం అభాసుపాలు చేశారన్నారు. అయితే, తమ ప్రభుత్వం మాత్రం ఉక్కు మహిళ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించామని వ్యాఖ్యానించారు. నాణ్యమైన చీరలు అందించే ఈ పథకాన్ని రెండు విడతలుగా అమలు చేస్తున్నామన్నారు. మొదటి విడతలో భాగంగా నేటి నుంచి తెలంగాణ తల్లి ఆవిష్కరణ దినోత్సవమైన డిసెంబర్ 9 వరకు గ్రామీణ మహిళలకు చీరల పంపిణీని పూర్తి చేస్తామన్నారు. రెండో విడతలో భాగంగా మార్చి 1, 2026 నుంచి పట్టణ ప్రాంత మహిళలకు చీరల పంపిణీ చేపడతామన్నారు. మొదటి విడతలో 65 లక్షల చీరలు, రెండో విడతలో 35 లక్షల చీరలు పంపిణీ చేస్తామన్నారు. మొత్తంగా కోటికి పైగా నాణ్యమైన చీరలను కోటి మంది మహిళలకు అందజేయాలన్న సంకల్పంతో ముందుకు వెళతామన్నారు. అర్హులైన ప్రతి మహిళకు నాణ్యమైన చీర అందించాలన్నదే తమ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ఇందిరమ్మ చీరలను పూర్తిగా సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేస్తున్నారని, ఉత్పత్తి ఆలస్యం అవుతున్న నేపథ్యంలో రెండు విడతల్లో పంపిణీ చేపడుతామన్నారు. చీరల నాణ్యత విషయంలో రాజీ పడటం లేదని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు.

## విజయవంతంగా ముగిసిన తెలంగాణ ఇంటర్ -

# స్పోర్ట్స్ చాంపియన్ షిప్ 2025





**ఎల్బీనగర్, నవంబర్ 19,(నగర నిజం):** సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ ఇంటర్-స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2025 చివరి రోజు బుధవారం వైభవంగా ముగిసింది. పలు రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈ క్రీడా మహోత్సవం ముగింపు వేడుకకు పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి బాబురావు సాగర్ తదితరులు హాజరై కార్యక్రమానికి మరింత ప్రతిష్టను చేకూర్చారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో సెయింట్ థెరిసా స్కూల్ అత్యధిక సంఖ్యలో అథ్లెట్లతో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పి.ఇ.టి. హనుమాన్ నాయక్ సారథ్యంలో బృందం మొత్తం క్రీడాస్ఫూర్తి, పట్టుదలతో ముందుకు సాగి ఈ ఏడాది టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించింది. కుంచెట్టి ఖేల్ క్షేత్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడా పోటీలలో జిమ్నాస్టిక్స్, స్కేటింగ్, టైక్వాండో, వుషు, స్విమ్మింగ్, కరాటే, చెస్ వంటి విభాగాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలన్నింటిలోనూ క్రమశిక్షణ, నైపుణ్యం, క్రీడా స్ఫూర్తి స్పష్టంగా ప్రతిఫలించి ఈ ఏడాది ఎడిషన్‌ను చిరస్మరణీయంగా మార్చాయి. ఈ ఛాంపియన్‌షిప్ నిర్వహణలో కె. మహేశ్వర్ (మాజీ కోశాధికారి, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్), కుంచెట్టి భవానీ ప్రసాద్ (సీఈఓ, కుంచెట్టి ఖేల్ క్షేత్ర), వెంకటేష్ (ఆర్గనైజింగ్ సెక్రటరీ), ప్రేమ్ రాజ్ (అధ్యక్షుడు, తెలంగాణ సెపక్తాక్రా అసోసియేషన్), కె. ప్రియాంక సాగర్ (అంతర్జాతీయ జిమ్నాస్ట్ %డ% కోచ్) కీలక పాత్ర పోషించారు. వెంటనే స్పందించిన కోచ్‌లు, తల్లిదండ్రులు, అథ్లెట్లు అందరూ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎక్కడా ఆటంకం లేకుండా సజావుగా సాగిన ఈవెంట్, అథ్లెట్-ఫ్రెండ్లీ వాతావరణం, సమగ్రమైన నిర్వహణ అందరినీ ఆకట్టుకుంది. "రైజ్, ట్రైన్, అండ్ కాంకర్" అనే ఛాంపియన్‌షిప్ నినాదాన్ని అథ్లెట్లు తమ ప్రదర్శనతో నెరవేర్చారని నిర్వాహకులు అన్నారు. రాష్ట్ర యువతలో క్రీడల పట్ల పెరుగుతున్న ఆకర్షణకు ఈ భారీ పాల్గొనడం నిదర్శనమని వారు పేర్కొన్నారు.









## హెల్త్ కార్డులు ఇవ్వండి... జర్నలిస్టుల

# ప్రాణాలు కాపాడండి

● **మంత్రి శ్రీధర్ బాబు తో పాటు ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు టీయూడబ్ల్యూజే మొర**

● **మంత్రికి వినతి పత్రం అందజేసిన టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా, రాష్ట్ర నేతలు**



**రాజేంద్రనగర్,నవంబర్ 19 (నగరనిజం ప్రతినిధి):** ఆర్థిక స్తోమత లేక విధి నిర్వహణలో అనారోగ్యానికి గురై పిట్టల్లా రాలిపోతున్న జర్నలిస్టుల ప్రాణాలు కాపాడాలని మంత్రి శ్రీధర్ బాబు కు టీయూడబ్ల్యూజే రాష్ట్ర మరి యు రంగారెడ్డి జిల్లా నేతలు విజ్ఞప్తి చేశారు. హెల్త్ కార్డులు మంజూరు చేసి జర్నలిస్టుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని వారు మంత్రికి మొరపెట్టుకున్నారు. మరోవైపు అనారోగ్యంతో మృత్యువాత పడ్డ జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు మొరపెట్టు కున్నారు. ఈ మేరకు టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలీం పాషా, దాడుల నివారణ కమిటీ సభ్యుడు ఏ భీమయ్య ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన జర్నలిస్టులు బుధవారం నాడు మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రాలు అందజేశారు. బుధవారం నాడు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మణికొండ లో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలీం పాషా, దాడుల నివారణ కమిటీ సభ్యుడు ఏ భీమయ్య ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ కు చెందిన వి6 మరియు వెలుగు జర్నలి స్ట్ మంచర్ల నర్సింగ్ రావు వారం రోజుల క్రితం గుండెపోటుకు గురై తీవ్ర అనారోగ్యంతో బంజారాహిల్స్ లోని స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ కు చెందిన ఓ జర్నలిస్టు గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పో యాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నప్పటికీ జర్నలిస్టులకు ఇప్పటి వరకు హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయలేదని రాష్ట్ర కార్యదర్శి కొంప ల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ సలీం పాషా, దాడుల నివారణ కమిటీ సభ్యుడు భీమయ్య తదితర రాజేంద్ర నగర్ రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన జర్నలిస్టులు మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముందు వాపోయారు. ఆర్థిక స్తోమత లేని ఎందరో జర్నలిస్టులు విధి నిర్వహణలో అనారోగ్యంతో పాటు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంకు చెందిన వి6 మరియు వెలుగు జర్నలిస్ట్ మంచర్ల నర్సింగ్ రావు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నందున ప్రభుత్వం ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డికి మొరపెట్టుకున్నారు. జర్నలిస్టుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి..... జర్నలిస్టులను ఆదుకోవడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ జర్నలిస్టులు భీమయ్య, సూర్యనారాయణ, రాజేందర్ రెడ్డి, రాజు, విష్ణు, రాము, శేఖర్ రెడ్డి, నరేందర్, బాలసుబ్రమణ్యం, లక్ష్మీనారాయణ, విజయ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.




# విరిగిన కొమ్మను తొలగించండి



**మహేశ్వరం, నవంబర్ 19, (నగరనిజం) :** రెండు రోజులుగా రహదారిపై చెట్టుకొమ్మ విరిగి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో మహేశ్వరం గేటు నుండి మండల కేంద్రానికి వెళ్లే రహదారిపై ప్రజయ్ విల్లాస్ సమీపంలో భారీ వాహనం వెళ్లడంతో రహదారిపై ఉన్న ఓ చెట్టు కొమ్మ విరిగి ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో ప్రయాణికులకు మరింత ప్రమాదకరంగా మారడంతో ప్రజలు ఆందోళనలకు గురవుతున్నారు. వెంటనే తుక్కుగూడ మున్సిపాలిటీ అధికారులు స్పందించి విరిగిన కొమ్మను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# "ఉక్కు మహిళకు వెలుగుల నివాళి"

- **వలిగొండలో ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు ఘనంగా**



**యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ నవంబర్ 19 (నగర నిజం):** "పేదల పక్షాన నిలిచిన ధైర్య నాయకత్వం సంక్షోభాలను అవకాశాలుగా మార్చిన దూరదృష్టి భారత రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ఉక్కు మహిళ" అని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటూ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ 107వ జయంతిని వలిగొండ మండలంలో ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. "ఇందిరా గాంధీ చూపిన సేవాభావం మా తరాలకు స్ఫూర్తి" అని నాయకులు ప్రకటించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య, మాజీ ఎంపీపీ నూతి రమేష్, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ధర్మకర్త ఈ. తాప రాములు, మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకట పాపిరెడ్డి, సీనియర్ నాయకులు బత్తిని సహదేవ్, బద్దం సంజీవరెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పబ్బు సురేందర్, కాసుల వెంకన్న, పులి పంపుల రాములు గౌడ్, పంజాల రమేష్, మారగోని నరసింహ, దండ మల్లికార్జున్, కీర్తి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ "ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం చేసిన కృషి అపారమైనది","ఆమె ధైర్యం, నిర్ణయ సామర్థ్యం ఈ తరానికి దిశానిర్దేశం చేస్తుంది" అని పేర్కొన్నారు.

# అవుషాపూర్‌లో అందెశ్రీ సంతాప సభ

**మేడ్చల్ కీసర నవంబర్ 19 (నగర నిజం)** మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్‌లోని డి జి ఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం అందెశ్రీ సంతాప సభ జరుగింది. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, కోదండ రామ్, అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు అందెశ్రీ సేవలను స్మరించుకుని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అందెశ్రీ కుటుంబ సభ్యులు కవులు గాయకులు అందె శ్రీ అభిమానులు సినీ నటుడు ఆర్ నారాయణమూర్తి, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి విమలక్క స్థానిక నాయకులు ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఉల్లి పావని జంగయ్య యాదవ్, మామిళ్ళ ముత్యాల యాదవ్, వైయస్సార్ సీనియర్ జర్నలిస్టు పిట్టల శ్రీశైలం, సిహెచ్ వెంకట్రెడ్డి, మారం లక్ష్మారెడ్డి ,బొక్క ప్రభాకర్ రెడ్డి, బొక్క సంజీవరెడ్డి , వెంకట్, నారాయణ, జీవన్ రెడ్డి, పద్మారావు, వరికుప్పల లింగస్వామి, జంపాల రమేష్, బొక్క సత్తిరెడ్డి, పాల్గొని నివాళు లర్పించినారు.

# ప్రజలకు ప్రమాదకరంగా "అక్షిత వెంచర్"





- **రోడ్డు కంటే ఎత్తుగా మట్టి పోయడంతో నీరు నిలుస్తున్న వైనం**
- **తుమ్మలూరు వెళ్లే ప్రయాణీలకు తప్పని తిప్పలు**

**మహేశ్వరం,నవంబర్ 19, (నగరనిజం) :** మహేశ్వరం నుండి తుమ్మలూరు వెళ్లే ప్రజలకు తిప్పలు తప్పడం లేదు మండల కేంద్రం నుండి తుమ్మలూరు వెళ్లే రహదారి సమీపంలోని పొట్టికుంట దగ్గర నూతనంగా అక్షిత వెంచర్ ఏర్పాటు చేస్తున్న వ్యక్తులు రోడ్డు కంటే మట్టిని ఎత్తుగా పోయడంతో ఊరిలో నుండి వచ్చే నీరు మొత్తం ప్రధాన రహదారిపై నిలుస్తున్నాయి. దీంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా మారింది , గతంలో మహేశ్వరం బొడ్రాయి పరిసర ప్రాంతాల్లో నుండి వచ్చే నీరంతా పొట్టికుంటా దగ్గర ఉన్న కల్వర్టు నుండి సాఫీగా వెళ్లేది అక్కడ అక్షిత వెంచర్ ఏర్పాటు చేసిన యజమానులు మట్టి రోడ్డుకంటే ఎత్తుగా పోయడంతో నీరు ఎటు వెళ్లలేక రహదారి పైనే భారీగా నిలుస్తున్నాయి. ప్రయాణికులకు ఒక వాహనం వెళుతుంటే మరో వాహనం వెళ్తున్న సమయంలో మురికి నీళ్లు ప్రయాణికులపై పడుతున్నాయి. మురికినీరు రోడ్డు మీద నిలవకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తుమ్మలూరు ప్రజలతో పాటు వాహనా దారులు కోరుతున్నారు. ఓ పక్కన పెద్ద మూలమలుపు దాంతోపాటు చెట్లు పెద్దగా పెరిగి అటు తుమ్మలూర్ ఇటు మహేశ్వరం నుండి వచ్చే వాహనాలు ఎదురెదురుగా కనిపియకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది కావున మహేశ్వరం గ్రామపంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో నుండి వచ్చే నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోని ఏపుగా పెరిగిన చెట్లను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

### మట్టి పోయడంతోనే నీరు వెళ్లడం లేదు

**మంచాల దర్శన్ ,తుమ్మలూరు వాస్తవ్యులు**



తుమ్మలూరు నుండి వస్తుంటే పొట్టికుంట సమీపంలో మురికి నీరు ఎక్కువగా నిలుస్తున్నాయి. గతంలో నీరు కల్వర్టునుండి సాఫీగా వెళ్ళేది కొత్తగా ఏర్పాటు చేస్తున్న అక్షిత వెంచర్ యజమానులు రోడ్డు కంటే ఎత్తుగా మట్టి పాయడంతో నీళ్ళు రోడ్డుపై భారీగా నిలుస్తున్నాయి. మహేశ్వరం నుండి తుమ్మలూరు వెళ్లే వాహనాదారులు రహదారిపై నీళ్ళను తప్పించే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం ఇదే దారిలో వెళ్తుంటాము ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది తక్షణమే గ్రామపంచాయతీ అధికారులు మహేశ్వరం నుండి వచ్చే నీరు కల్వర్టునుండి వెళ్లేలా చర్యలు తీసుకోవాలి లేదంటే రహదారిపై ధర్నా చేస్తాం.

# భక్తితోనే మానవునికి మనశ్శాంతి ప్రశాంతత..

- **విశ్వకర్మ రంగారెడ్డి జిల్లా కో కన్వీనర్ గన్నోజి భాస్కర చారి..**
- **హిమాయత్ నగర్ మహేందర్ ముదిరాజ్ పాదయాత్ర ముగించుకొని రావడంతో ఘన స్వాగతం..**



**మొయినాబాద్,19 నవంబర్ (నగర నిజం):** భక్తి భావం కలిగి ఉన్నప్పుడే మానవునికి మనశ్శాంతి ప్రశాంతత లభిస్తుందని విశ్వకర్మ రంగారెడ్డి జిల్లా కో కన్వీనర్ గన్నోజి భాస్కర చారి అఖిలభారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవి యాదవ్ లు పేర్కొన్నారు. హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన ముదిగొండ మహేందర్ యాదవ్ 18వ సారి అయ్యప్ప మాల ధరించి శబరిమలకు హిమాయత్ నగర్ నుంచి పాదయాత్రను అక్టోబర్ 10 తారీఖున ప్రారంభమై శబరిమలను పాదయాత్రగా వెళ్లి స్వామివారిని దర్శించుకుని నవంబర్ 19న హిమాయత్ నగర్ కు వచ్చారు ఈ పాదయాత్ర నగర్ అల్లం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పాదయాత్రలో బయలుదేరిన ఆయనకు హిమైత్ నగర్ లో అయ్యప్ప స్వాములు నాయకులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా 18వ సారి అయ్యప్ప మాల ధరించి శబరిమలకు వెళ్లి రావడంతో సామలంతా సామి పాదం తీసుకున్నా రు ఈ సందర్భంగా భాస్కర్ చారి మాట్లాడుతూ మారు తున్న కాలానికి అనుగుణంగా భారతదేశంలో హిందుత్వం పై భక్తులు శ్రద్ధ చూపాలని అన్నారు భక్తి భావం కలిగి భక్తులు దైవాన్ని కొలిచినప్పుడే మనశ్శాంతి ప్రశాంతత మానవునిలో కలుగుతుందని సూచించారు ఈ కార్యక్రమంల హిమాయత్ నగర్ మాజీ వార్డు సభ్యులు సీనియర్ బిల్డర్ మాల యాదయ్య కుమ్మడి నవీన్ అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుల స్వాధీనం చర్య వేగం

- **పాఠశాల బస్సు యజమానులపై కేసు నమోదు**



**నగర నిజం, జవహర్ నగర్, నవంబర్ 19:** కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులతో నిండిన బస్సు నిన్న (18/11/25) స్టీరింగ్ రాడ్ విరిగిన ఘటనపై స్థానికులు చేసిన ఫిర్యాదుకు ఆర్ టి ఓ-ఎం వి ఐ ఉప్పల్ అధికారులు వెంటనే స్పందించారు.ఫిర్యాదు అనంతరం అధికారులు ప్రాంతంలోని పాఠశాల వాహనాలను పరిశీలించగా సరైన పత్రాలు లేకుండా ఫిట్నెస్ లేకుండా నడుస్తున్న దాదాపు పది బస్సులు బయటపడ్డాయి. ఈ బస్సులను స్వాధీనం చేసి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ తీసుకున్న ఈ చర్యను స్థానికులు అభినందిస్తూ ఆర్ టి ఓ-ఎం వి ఐ ఉప్పల్ విభాగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతిరోజు ప్రయాణించే పాఠశాల బస్సులకు ఫిట్నెస్ తప్పనిసరి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

- **ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి**
- **యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం**



**వలిగొండ నవంబర్ 19(నగర నిజం):** ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాల గురించి వివరాలు అడిగారు 100 మందికి పైగా రోగులు ఆసుపత్రిని సందర్శించినట్టు గుర్తించారువైద్యుడు డాక్టర్ రషీద్ మరియు స్టాఫ్ నర్స్ అరుణతో మాట్లాడిన సందర్భంగా వాతావరణ మార్పులు గురించి అడిగారు

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి సందర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. ఇటీవల చలి తీవ్రత పెరగడంతో జలుబు, జ్వరం, దగ్గు వంటి సమస్యలు అధికంగా ఏర్పడుతున్నాయని వైద్య సిబ్బందితో మాట్లాడిన ఆయన వెల్లడించారు.ఆసుపత్రిలో రోజువారీగా 100 మందికి పైగా రోగులు వస్తున్నట్లు గుర్తించిన ఎంపీడీవో, అవసరమైన మందుల నిల్వను సరిపడా ఉంచాలని సూచించారు. వాతావరణ మార్పుల కారణంగా వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉండటంతో ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు.ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రత, స్టోర్‌రూమ్‌లో మందుల అందుబాటు, అత్యవసర చికిత్సా సదుపాయాలను స్వయంగా పరిశీలించిన ఎంపీడీవో జిలేందర్ రెడ్డి, చలి కాలం దృష్ట్యా రోగులకు తగిన జాగ్రత్తలు తీసుకునేలా సూచనలు ఇవ్వాలని అన్నారు.

# ' ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం'

- **పేదరిక నిర్మూలనకు ఇందిరాగాంధీ కృషి ఎనలేనిది**
- **ఆదిభట్ల మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్**
- **ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 19 ( నగరనిజం ) :** భారతదేశ ప్రగతికోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అందించిన సేవలు మరువలేనివని, వారు చేసిన సేవలు చిరస్మరణీయం అని ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్ అన్నారు. ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా ఇందిరాగాంధీకి నివాళ్లు అర్పిస్తూ బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు... కాంగ్రెస్ పార్టీకి ఇందిరమ్మ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. భారతదేశానికి 1966 జనవరి 24న మొట్ట మొదటగా ప్రధాన బాధ్యతలు చేపట్టిందన్నారు. నాలుగు పర్యాయాలుగా పీఎంగా ఉండి దేశాన్ని సురక్షితంగా పరిపాలించిన ఘనత ఆమెదేనని అన్నారు. కులమతాలకు అతీతంగా నవీన భావాలను కలిగిన ఆమె ఆధర్శంగా నిలిచి తొలి మహిళా ప్రధాన మంత్రిగా కాంగ్రెస్ బాధ్యతలు స్వీకరించి మొట్ట మొదటి మహిళా ప్రధాన మంత్రిగా రికార్డు సృష్టించిందన్నారు. నేటి వరకు కూడా మరో మహిళా ఆ స్థానాన్ని చేపట్ట లేదని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికోసం ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు యావత్ దేశం ప్రగతి పథంలో పయనించేందుకు మేలు చేశాయన్నారు. భారత ప్రధానిగా మకుటంలేని మహారాణీలా పదవిలో ఉండి దృఢమైన ఆత్మస్థైర్యం, నిరంకుశ ధోరణి, రాజీపడని మనస్తత్వం అరుదైన ప్రజాస్వామ్య నియంతృత్వ పాలన అందించి చరిత్రలో నిలిచిపోయరన్నారు. దేశంలో మొట్టమొదటి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. ఇందిరాగాంధీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇందిరాగాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. అందుకే రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను అమలు చేయడం సంతోషకరమన్నారు.

# జిల్లాలో 'నెంబర్ ప్లేట్' ఉల్లంఘనపై స్పెషల్ డ్రైవ్

- **జిల్లాలో 3,325 వాహనాలు సీజ్**
- **జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి**





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 నగరనిజం:**వికారాబాద్ జిల్లాలో సరైన నెంబర్ ప్లేట్లు లేని, టాంపరింగ్ చేయబడిన లేదా అక్రమ నెంబర్ ప్లేట్లతో తిరుగుతున్న వాహనాలపై పోలీసులు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా 2025 అక్టోబర్ నెలలో మొత్తం 3,325 వాహనాలను సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి వెల్లడించారు. రోడ్డు భద్రత, నేరాల నియంత్రణ మరియు శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ స్పష్టం చేశారు.జిల్లాలోని మూడు సబ్-డివిజన్ల పరిధిలో నమోదైన కేసుల వివరాలను పరిశీలిస్తే, పరిగి సబ్-డివిజన్‌లో అత్యధికంగా 1,843 వాహనాలను సీజ్ చేశారు. ఇందులో పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో 575 వాహనాలు చేన్గుముల్‌లో 512కుల్కచర్లలో 204దోమలో 189 బొంరాస్‌పేటలో 158 దౌల్తాబాద్‌లో 69 దుద్యాల్‌లో 73 వాహనాలు ఉన్నాయి. వికారాబాద్ సబ్-డివిజన్‌లో మొత్తం 1,085 వాహనాలు సీజ్ అయ్యాయి. వీటిలో వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో 639 వాహనాలు, కోట్పల్లిలో 84 బంట్వారంలో 87 ధారూర్‌లో 69 నవాబ్‌పేట్‌లో 67 మార్పల్లిలో 65 మోమిన్‌పేట్‌లో 74 వాహనాలు ఉన్నాయి. ఇక తాండూర్ సబ్-డివిజన్‌లో 397 వాహనాలు సీజ్ చేయడం జరిగింది. వీటిలో కారన్‌కోట్‌లో 130 తాండూర్‌లో 119 బషీరాబాద్‌లో 99 పెద్దేముల్‌లో 44 యాలాల్‌లో 5 వాహనాలు ఉన్నాయి. ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా సరైన నెంబర్ ప్లేట్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే, ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లు ప్రతి నెలా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కొనసాగుతాయని తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, చట్టాలను గౌరవించాలని ఎస్పీ తెలిపినారు.

# స్వరాష్ట్రంలోను "మారని జర్నలిస్టుల" సమస్యలు






- **నాయకులకు సేవ చేయడమే తప్ప సాధించిందేమీ లేదు**
- **సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం మరింత ఉధృతం**
- **జర్నలిస్టుల సమస్యలపై టిడబ్ల్యూజేఎఫ్ కలెక్టరేట్ ముందు భారీ ధర్నా**

**మహేశ్వరం ,నవంబర్ 19, (నగరనిజం)** :స్వరాష్ట్రంలోనూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు శేరిబాయ్ గణేష్ కార్యదర్శి మైల సైదులు పేర్కొన్నారు. పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించి అక్రిడిటేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని రంగరెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ బి నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు దాటిన నేటికి జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకుండా స్టిక్కర్లతోనే కాలక్షేపం చేస్తున్నాయని వారు మండిపడ్డారు. కొంతమంది జర్నలిస్టులను విదులనుండి తొలగించబడిన ఆ వ్యక్తులు పాత కార్డులను ఉపయోగిస్తున్నారు. కొత్తగా వృత్తిలోకి వచ్చిన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఐఏఎస్ అధికారులు డీపిఆర్వోలు ఏం చేస్తున్నారని వారు విమర్శించారు. రెండు సంవత్సరాలుగా అక్రిడేషన్ కార్డులు ఇచ్చే విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పాఠశాలల్లో ఫీజు రాయితీపై డీఈవో లేఖలు ఇచ్చిన ప్రైవేట్ విద్యాసంస్థలు స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాలుగా జర్నలిస్టు రంగంలో ఉంటూ రాజకీయ నాయకులకు సేవ చేయడమే తప్ప జర్నలిస్టులు సాధించిందంటూ ఏమీ లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇండ్ల స్థలాల అంశం సైతం వినిపించకుండా పోయిందన్నారు. సమాజంలోని అందరి సమస్యలు పరిష్కరిస్తూ పోతుంటే తమ సమస్యలను నాయకులతో పాటు ప్రభుత్వాలు సైతం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ముందుకు వెళ్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం, చేవెళ్ల, ఇబ్రహీంపట్నం, షాద్ నగర్, రాజేంద్రనగర్, ఎల్బీనగర్ ,టిడబ్ల్యుజేఎఫ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసం ఇందిరాగాంధీ ఎనలేని సేవలు

- **మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య**



**మహేశ్వరం,నవంబర్ 19, నగరనిజం)** : భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరా గాంధీ భారత రాజకీయ చరిత్రలో చిరస్మరణీయమైన నాయకురాలన్నారు. దేశ అభివృద్ధి, దృఢమైన పరిపాలన, పేదల సంక్షేమం కోసం ఆమె చేసిన కృషి నేటికీ అందరికీ ప్రేరణగా నిలుస్తోందన్నారు. అలాగే ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో, దేశ కోసం కీలకమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఇందిరా గాంధీ పాత్ర అపూర్వమన్నారు. పేదల కోసం గరీబీ హటావో, సమగ్ర గ్రామాభివృద్ధి వంటి పథకాలు ఆమె దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాకి ఈశ్వర్ , ఏర్పుల శ్రీశైలం, మంత్రి బాల్ రాజ్, వత్తుల నారాయణ ,ఆవుల యాదయ్య, బంగరిగళ్ల లాజర్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు

## ' ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం '

- **పేదరిక నిర్మూలనకు ఇందిరాగాంధీ కృషి ఎనలేనిది**
- **పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 19 ( నగరనిజం ) :** భారతదేశ ప్రగతికోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అందించిన సేవలు మరువలేనివని, వారు చేసిన సేవలు చిరస్మరణీయం అని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బాటసింగారం సహకార సంఘం చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా ఇందిరాగాంధీకి నివాళ్లు అర్పిస్తూ బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడారు... కాంగ్రెస్ పార్టీకి ఇందిరమ్మ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. భారతదేశానికి 1966 జనవరి 24న మొట్ట మొదటగా ప్రధాన బాధ్యతలు చేపట్టిందన్నారు. నాలుగు పర్యాయాలుగా పీఎంగా ఉండి దేశాన్ని సురక్షితంగా పరిపాలించిన ఘనత ఆమెదేనని అన్నారు. కులమతాలకు అతీతంగా నవీన భావాలను కలిగిన ఆమె ఆధర్శంగా నిలిచి తొలి మహిళా ప్రధాన మంత్రిగా కాంగ్రెస్ బాధ్యతలు స్వీకరించి మొట్ట మొదటి మహిళా ప్రధాన మంత్రిగా రికార్డు సృష్టించిందన్నారు. నేటి వరకు కూడా మరో మహిళా ఆ స్థానాన్ని చేపట్టలేదని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికోసం ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు యావత్ దేశం ప్రగతిపథంలో పయనించేందుకు మేలు చేశాయన్నారు. భారత ప్రధానిగా మకుటంలేని మహారాణీలా పదవిలో ఉండి దృఢమైన ఆత్మస్థైర్యం, నిరంకుశ ధోరణి, రాజీపడని మనస్తత్వం అరుదైన ప్రజాస్వామ్య నియంతృత్వ పాలన అందించి చరిత్రలో నిలిచిపోయరన్నారు. దేశంలో మొట్టమొదటి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. ఇందిరాగాంధీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇందిరాగాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. అందుకే రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను అమలు చేయడం సంతోషకరమన్నారు.

# దేవరకద్ర పెద్ద చెరువులో చేప పిల్లలు విడుదల చేసిన అధికారులు





- **మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **మత్స్య శాఖ ప్రత్యేక అధికారి ఏడి రాధా రోహిణి**

**నవంబర్ 19,(నగరనిజం ప్రతినిధి)**మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువులో మత్స్యశాఖ ప్రత్యేక అధికారి ఏడి రాధా రోహిణి ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉచిత చేప పిల్లలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తి రాయితీతో చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిషనరి జిల్లా చైర్మన్ గోనెల శ్రీనివాస్,ఎంపీడీవో శ్రీనివాసరావు,తాసిల్దార్ దిపిక,ఎస్ఐ నాగన్న, మండల మత్స్యశాఖ అధ్యక్షుడు వెంకట్రాములు, మాజీ ఎంపిటిసి వర్మ,బిసు నర్సింహా రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,అంజన్ కుమార్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ వెంకటేష్,టీ.వెంకటన్న మరియు అధికారులు, ముదిరాజ్ సంఘం పెద్దలు, యువకు లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు

- **వరంగల్ రీజియన్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ బెజ్జారపు రవీందర్**




**రాయికల్ నవంబర్ 19 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వరంగల్ రీజియన్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ బెజ్జారపు రవీందర్ గారు కెరీర్ గైడెన్స్ గురించి వివరించడం జరిగింది. పదవ తరగతి నుంచి ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఉంటే మంచి విద్య మరియు ఉద్యోగాలు అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఐటిఐ, పాలిటెక్నిక్ ,ట్రిబుల్ ఐటీ లాంటి విద్యా ఉద్యోగ అవకాశాలు కూడా పదవ తరగతి నుంచి మొదలవుతాయని తెలియజేయడం జరిగింది. విద్యార్థులు ఇంగ్లీష్, గణితం, సైన్స్ మరియు సోషల్ పట్ల ఎక్కువ అవగాహన కలిగి ఉండడం ద్వారా ప్రవేశ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించగలరని తెలిపారు. విద్యార్థులకు తమ భవిష్యత్తు పదవ తరగతి నుండి మొదలవుతుందని మరియు తమ లక్ష్యాలకు అనుగుణంగా వారికి తగిన సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు గారు మాట్లాడుతూ బెజ్జారపు రవీందర్ గారు ఇదే పాఠశాలలో చదివి ఉపాధ్యాయ వృత్తి నుండి గ్రూప్-1 ఉద్యోగం సాధించి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వివిధ పదవులు చేపట్టి ప్రస్తుతం వరంగల్ రీజియన్ ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్గా ఉండడం చాలా గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదవడం ద్వారా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ , రవీందర్ ,మల్లేశం, సత్యనారాయణ, అలీ రాజా, గంగాధర్, శివానందం, పారిపెల్లి గంగాధర్, శ్రీకాంత్, రాము, వనిత, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరికీ ప్రభుత్వ చీరలందిస్తాం

- **డిసెంబర్ 9 వరకు చీరల పంపిణీ కొనసాగుతుంది.**
- **మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం,నవంబర్ 19, (నగరనిజం)** : రాష్ట్రవ్యాప్తంగా మహిళలందరికీ చీరలు అందిస్తామని తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. చీరల పంపిణీ కార్యక్రమం డిసెంబర్ 9 వరకు కొనసాగుతుందని తెలిపారు.తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారందరికీ మహిళా సమాఖ్య ద్వారా ప్రతీ మహిళకు చీరెలు అందిస్తామన్నారు.ఇప్పటికే మహిళలకు రూ.27వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించామని గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం, విద్యుత్, రూ.500 గ్యాస్ సిలెండర్ సహా సోలార్ పవర్, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు ఇలా ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కృషి చేస్తుందని కేఎల్ఆర్ గుర్తు చేశారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో అనేక పథకాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని కేఎల్ ఆర్ అన్నారు.

# రంగారెడ్డి కలెక్టర్ రేట్ లో డ్రైనేజీ లీకేజీ

- **రెవెన్యూ కార్యాలయానికి సమీపంలో దుర్వాసన**



**మహేశ్వరం,నవంబర్ 19, (నగరనిజం)** : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం లో డ్రైనేజీ పైప్ లీక్ అవ్వడంతో అక్కడికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ముఖ్యంగా జిల్లా రెవెన్యూ కార్యాలయానికి సమీపంలోనే డ్రైనేజీ నీరు నిల్వ కావడంతో దుర్వాసన వ్యాపిస్తుందని ప్రజలు, ఉద్యోగులు అసహనానికి గురవుతు న్నారు.రోజూ వందల సంఖ్యలో ప్రజలు భూ సమస్యలు, ఆదాయ ధృవపత్రాలు, ఫిర్యాదు లతో ఇతర రెవెన్యూ సంబంధిత పనుల కోసం కార్యాలయానికి వస్తుంటారు.జిల్లా స్థాయి కార్యాలయం వద్దే ఇలాంటి మురుగు సమస్య ఉండటం చాలా బాధాకరం. కనీసం ఇక్కడైనా పరిశుభ్రత పాటించేల అధికారులు చూడాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత శాఖసిబ్బందికి ఈ విషయం పలు సార్లు తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు చెబుతున్నారు. డ్రైనేజీ లీకేజీని వెంటనే సరిచేసి, కార్యాలయ ప్రాంగణంలో పరిశుభ్రతను మెరుగుపరచాలని ప్రజలు మరియు ఉద్యోగులు జిల్లా పరిపాలన అధికారులను కోరుతున్నారు.

## లింక్ వెల్ టెలి సిస్టమ్ సహకారంతో నూతన వాటర్ ప్లాంట్

- **విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన యాజమాన్యం**



**మహేశ్వరం,నవంబర్ 19, (నగరనిజం)** : ప్లాస్టిక్ వాడకం పిల్లలు ఆరోగ్యానికి ఎంతో ప్రమాదకరమని పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో లింక్ వెల్ టెలి సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రీతం రాజ్ ప్యూరిఫైయర్ వాటర్ మేనేజర్ రమేష్ తో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని లింక్ వెల్ టెలి సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు ఆర్ఓ ప్లాంట్ ను బహూకరించడం ఎంతో సంతోషకరమన్నారు. విద్యార్థులకు ప్లాస్టిక్ బాటిల్స్ తొలగించి నూతనంగా స్టీల్ బాటిల్లను అందించినందుకు విద్యార్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీంతో పాఠశాలలో స్టీల్ బాట్లను వాడకం నిషేధించగలిగామని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేజి నిర్మాత పాపగల రవీందర్. మాజీ ఉపసర్పంచ్ గీతా సురేందర్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రేవెల్లె సాయి పాపగల్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల వేధింపులతో యువకుడు మృతి



**నగర నిజం, జవహర్ నగర్, నవంబర్ 19:** బాలాజీ నగర్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన కట్టా సందీప్ విషాదకర మరణం చోటుచేసుకుంది. గతంలో చెడు వ్యసనాలకు అలవాటు పడి కొంతకాలం దొంగతనాలు చేసేటప్పుడు బాలరాజు, కట్టా సందీప్ స్నేహితులుగా ఉండేవారు. ఆ తరువాత సందీప్ తన తప్పును గ్రహించి దొంగతనాలు మాని పనిచేసుకుంటూ జీవనం ప్రారంభించాడు. ఈ నేపథ్యంలో సందీప్ మార్పును అంగీకరించని బాలరాజు కక్ష పెంచుకున్నాడు. ఇటీవల బాలరాజు, సంతోష్ నగర్కు చెందిన హరీష్ కుమార్ కలిసి ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలకు సందీప్ ను తీసుకెళ్లి సాయంత్రం ఎనిమిది గంటలకు విడిచిపెట్టేవారు. అతనికి మత్తు పానీయాలు అలవాటు చేయడానికి ఒత్తిడి తెస్తూ పని చేయనివ్వకుండా వేధిస్తున్నారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.తేదీ 17.11.2025 సాయంత్రం ఎనిమిది గంటల సమయంలో శ్రీరామ్ నగర్ కాలనీ ఖాళీ ప్రదేశంలో బాలరాజు, హరీష్ కుమార్ ఇద్దరూ సందీప్ ను తనతో దొంగతనాలకు రాకపోవడం, మత్తు పానీయాలు తాగడానికి రావడం లేదన్న కారణంతో తీవ్రంగా కొట్టినట్టు తెలిసింది. ఘటన తర్వాత సందీప్ ఇంటికి వెళ్లి జరిగిన విషయాన్ని తన తల్లి కవితకు చెప్పాడు.తాను మత్తు పానీయాలు తాగాలని బలవంతం చేస్తున్నారని, రాకపోతే కొట్టి చంపుతామని బెదిరిస్తున్నారని తెలిపాడు. అదే రోజు రాత్రి సుమారు పది గంటల సమయంలో మానసిక ఆవేదనకు గురైన సందీప్ బ్లేడ్, కత్తితో తన గొంతు కోసుకున్నాడు. ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై సందీప్ తల్లి కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు జవహర్ నగర్ పోలీసులు బాలరాజు, హరీష్ కుమార్ పై కేసు నమోదు చేసి నిన్న రాత్రి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం ఈరోజు రిమాండ్ కు తరలించారు.

# 'ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి'

- పేదరిక నిర్మూలనకు ఇందిరాగాంధీ కృషి ఎనలేనిది
- కేశంపేట్ మాజీ తాజా జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా, నవంబర్ 19 ( నగరనిజం ) : భారతదేశ ప్రగతికోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అందించిన సేవలు మరువలేనివని, వారు చేసిన సేవలు చిరస్మరణీయం అని కేశంపేట్ తాజా మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా ఇందిరాగాంధీకి నివాళ్లు అర్పిస్తూ బుధవారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడారు... కాంగ్రెస్ పార్టీకి ఇందిరమ్మ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. భారతదేశానికి 1966 జనవరి 24న మొట్ట మొదటగా ప్రధాన బాధ్యతలు చేపట్టిందన్నారు. నాలుగు పర్యాయాలుగా పీఎంగా ఉండి దేశాన్ని సురక్షితంగా పరిపాలించిన ఘనత ఆమెదేనని అన్నారు. కులమతాలకు అతీతంగా నవీన భావాలను కలిగిన ఆమె ఆధర్శంగా నిలిచి తొలి మహిళా ప్రధాన మంత్రిగా కాంగ్రెస్ బాధ్యతలు స్వీకరించి మొట్ట మొదటి మహిళా ప్రధాన మంత్రిగా రికార్డు సృష్టించిందన్నారు. నేటి వరకు కూడా మరో మహిళా ఆ స్థానాన్ని చేపట్టలేదని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికోసం ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు యావత్ దేశం ప్రగతిపథంలో పయనించేందుకు మేలు చేశాయన్నారు. భారత ప్రధానిగా మకుటంలేని మహారాణీలా పదవిలో ఉండి దృఢమైన ఆత్మసైర్యం, నిరంకుశ ధోరణి, రాజీపడని మనస్తత్వం అరుదైన ప్రజాస్వామ్య నియంతృత్వ పాలన అందించి చరిత్రలో నిలిచిపోయరన్నారు. దేశంలో మొట్టమొదటి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. ఇందిరాగాంధీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇందిరాగాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. అందుకే రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను అమలు చేయడం సంతోషకరమన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాల్సిందే...





- అర్హులైన జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శేరిబాయి గణేష్
- చిన్నా, పెద్ద తేడా లేకుండా అర్హులైన వారికి అక్రిడిటేషన్ ఇవ్వాలి
- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి
- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మైల సైదులు
- జర్నలిస్టుల హక్కుల కోసం సమిష్టిగా కృషి చేయాలి
- జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జర్నలిస్టుల ధర్నా
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి

**జర్నలిస్టుల వినతి**

ఇబ్రహీంపట్నం, నవంబర్ 19 ( నగరనిజం ) : రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ ఇవ్వాల్సిందేనని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ( టీడబ్ల్యూజేఎఫ్ ) జిల్లా అధ్యక్షులు గణేష్, కార్యదర్శి సైదులు డిమాండ్ చేశారు. అర్హులైన పాత్రికేయ మిత్రులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా అర్హులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. నూతన కార్డులు ఇవ్వకుండా ముడు నెలలకొకసారి స్టిక్కర్ వేసి పొడిగించడం సరైంది కాదన్నారు. గుర్తింపు పొందిన చిన్న పత్రికలకు సైతం అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నూతన అక్రిడిటేషన్, ఫీజు రాయితీ, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడంలో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన వారికి నూతన అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. హెల్త్ కార్డులు సైతం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఒడిదుడుకుల మధ్య వృత్తిని కొనసాగిస్తూన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. జర్నలిస్టులకు భద్రత కల్పించాలన్నారు. అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు అరికట్టాలన్నారు. ఈ క్రమంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న సంఘం రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం సభ్యులంతా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం కలిసికట్టుగా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలో డీఈవోతో సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఫీజు రాయితీ కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. త్వరలో నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మణికుమార్, రాందాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాజా పాషా, శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్షులు యాదగిరి, కార్యదర్శి జగన్, ఉపాధ్యక్షులు పంది శ్రీను, సహాయ కార్యదర్శి లింగం, కొండ్రు శివ, వెంకటేష్, మల్లేశ్, ఉపేందర్, వత్తుల భాస్కర్, పలు డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి

- తెలంగాణ ఆడబిడ్డ లకు సారె గా.. ఇందిరమ్మ చీర.
- జిల్లా కలెక్టర్లతో మహిళా సమైక్య సభ్యులతో సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు
- చీరల పంపిణీ ప్రక్రియకు ప్రత్యేక అధికారి నియమకం
- ఇందిరమ్మ చీరల పంపిణీలో పండగ వాతావరణంల నెలకొనాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 నగర నిజం : ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పై సచివాలయం నుండి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా.. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ....ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు.ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు.నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు.మహిళల ఉన్నతి– తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టలన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు.ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం,ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈరోజు నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు.మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు.కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులు,మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ... ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరుపుకోవాలన్నారు.మండల స్థాయి, గ్రామ స్థాయి లో ఒక కమిటీ ని ఏర్పాటు చేసి చీరల పంపిణి సజావుగా జరిగేలా చూడాలన్నారు. చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్ ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మున్సిపల్ కమీషనర్ లు, సంబంధిత అధికారులు, జిల్లా , మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




# మరికల్ లో ఘనంగా భారతదేశ ఉక్కు మహిళా ఇందిరాగాంధీ జయంతి

- గరీబ్ హటావో నినాదంతో పేద ప్రజలకు కనీస అవసరాలు కల్పన
- రాజాభరణాలు రద్దుచేసి,బ్యాంకులను జాతీయం చేసిన ఇందిరాగాంధీ



నవంబర్ 19,(నగరనిజం ప్రతినిధి) నారాయణ పేట్ జిల్లా మరికల్ మండల కేంద్రంలో భారత తొలి మహిళా ప్రధాని,భారతరత్న,ఉక్కు మహిళగా పేరు గాంచిన స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారతదేశ కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన మహా నాయకురాలు,ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ గారిని పేర్కొన్నారు.గరీబి హటావో నినాదంతో పేదలకు కనీస అవసరలు కల్పించి,రాజ భరణాలు రద్దు చేసి బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఇందిరాగాంధీ గారికే దక్కిందన్నారు.ఉక్కు మహిళగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరవలేనివని,ఆమె ఆశయాల సాధన కోసం ప్రతీ పౌరుడు కృషి చేయాలన్నారు.ఇందిరాగాంధీ హయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగింది.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందజేయడమే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్యమోహన్ రెడ్డి,మరికల్ మండల అధ్యక్షులు బి.వీరన్న,జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య,మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.ఆంజనేయులు,పోలేమోని రామకృష్ణ,గోవర్ధన్, గొల్ల రాజు, రామకృష్ణారెడ్డి,జె.రవి,ట్రైసన్ రఘు, పి.రఘు,బొంత మొగులయ్య,అంజి రెడ్డి,దామోదర్ రెడ్డి,ఏం.రఘు,పి.శ్రీనివాసులు,వి.నాగరాజు,గొల్ల ఆంజనేయులు,కె.రాజు, మల్లారెడ్డి,చెన్నారెడ్డి, కురుమన్న,చెన్నప్ప,గొల్ల విజయ్,అల్లబక్ష్, హనీఫ్,షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- పట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాధిక



ఇబ్రహీంపట్నం, నవంబర్ 19 ( నగరనిజం ) : విధ్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రొఫెసర్ రాధిక అన్నారు. జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ వారు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా యువజన ఉత్సవాలు 2025 పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం విద్యార్థులు సాహిత్య, సాంస్కృతిక విభాగాల్లో చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాధిక, సాహిత్య సాంస్కృతిక విభాగ కన్వీనర్ తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేష్ భవానిలు తెలియజేశారు. కథారచనలో టీనా కుమారి (బీఎస్సీ ప్రథమ సంవత్సరం) మొదటి బహుమతి , కవితా రచనలో సాయి కృప (బీకాం ప్రథమ సంవత్సరం) ద్వితీయ బహుమతి, చిత్రలేఖనంలో రజిత(బీకాం ప్రథమ సంవత్సరం) ద్వితీయ బహుమతులు సాధించారని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాధిక యువజన ఉత్సవాల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన కళాశాల సాహిత్య సాంస్కృతిక విభాగ కన్వీనర్ , తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేష్ భవాని లను అభినందించారు. మునుముందు మరెన్నో విజయాలు సాధించాలని కోరారు. సాహిత్య సాంస్కృతిక విభాగ కన్వీనర్ డాక్టర్ చింతల రాకేష్ భవాని మాట్లాడుతూ.. సాహిత్య, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో తమ కళాశాల విద్యార్థులు గతంలో రాష్ట్రపతి నిలయం వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతి, ఉస్మానియా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల పోటీలో బంజారా నృత్య విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్, అధ్యాపక, అధ్యాపకేతర, సిబ్బంది పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE